ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ : Registration No. :											

V1 – 2026

ವಿಷಯ ಸಂಕೇತ / Subject Code	**05 (NS)**

ತೆಲುగు / TELUGU

[సమయ: 3 గంటేగళు] [ఒట్టు ప్రశ్నేగళ సంఖ్యే : 46] [గరిష్ఠ అంకగళు : 80]

[Time : 3 Hours] [Total No. of questions : 46] [Max. Marks : 80]

సూచన : 'ఎ' విభాగములో మొదటి వ్రాసిన జవాబును మాత్రమే పరిగణనలోకి తీసుకొనబడును.

విభాగము – ఎ

I. **(అ) ఈ క్రింది ప్రశ్నలకు సరైన జవాబును ఎన్నుకొని రాయండి.** **(10 × 1 = 10)**

1) తిక్కన కాలము _____ శతాబ్దం.

ఎ) 13 వ శతాబ్దం బి) 15 వ శతాబ్దం

సి) 20 వశతాబ్దం డి) 21 వ శతాబ్దం

2) అల్లసాని పెద్దన బిరుదము

ఎ) ఆంధ్ర కవితాపితామహుడు

బి) పద కవితా పితామహుడు

సి) కవిసార్వభౌముడు

డి) వికటకవి

3) రఘూద్వహుడు

ఎ) పరాశరుడు బి) శక్తి

సి) శ్రీకృష్ణుడు డి) శ్రీరాముడు

4) శకుంతల భర్త

ఎ) శంతనుడు బి) దుష్యంతుడు

సి) సత్యవంతుడు డి) అశ్వపతి

5) ఎఱుకత 7 నెలల పసిబాలునిగా _____ చేసెను.

ఎ) శివుడు బి) విష్ణువు

సి) బ్రహ్మ డి) రాముడు

6) బిడాలము

ఎ) నక్క బి) పిల్లి

సి) కుక్క డి) పులి

7) సుదక్షిణాదిలీపులు దేనిని సేవించిరి?

ఎ) ఎద్దు బి) గుర్రం

సి) ఆవు డి) బర్రె

8) శృంగేరిలోని నది

ఎ) గంగానది బి) తుంగభద్ర

సి) కృష్ణానది డి) కావేరి

9) రామన్ చనిపోయిన సం॥రం

ఎ) 1960-11-21 బి) 1970-11-21

సి) 1962-10-10 డి) 1960-12-21

10) ఆమని పాడేడి ఏ ఋతువు?

ఎ) వసంత ఋతువు బి) గ్రీష్మ ఋతువు

సి) హేమంత ఋతువు డి) శిశిర ఋతువు

(ఆ) ఈ క్రింది పదముల ఆధారముగా ఖాళీలను పూరించుము. (5 × 1 = 5)

[క్రీ.పూ. 260 సం॥రం, ఆనందమయం, రామలింగ కవి, వేమన, శ్రీ వ్యాసరాయలు, డాక్టర్ రావూరిభరద్వాజ]

11) ఈ జగతి హృదయం _____.

12) కళింగ యుద్ధం జరిగిన సం॥రం _____.

13) పెద్దన కవితను తప్పు పట్టిన కవి _____.

14) చీమ తల్లి విశ్వాసం పాఠ్యభాగ రచయిత _____

15) కనకదాసు గురువు _____.

(ఇ) ఈ క్రింది వ్యతిరేక పదములను జతపరచి రాయండి. (5 × 1 = 5)

16)

(1) అన్యాయం	(A) అనారోగ్యం
(2) అవివేకం	(B) మోసం
(3) తరుగు	(C) వివేకం
(4) వెలుగు	(D) పెరుగు
(5) ఆరోగ్య	(E) చీకటి
	(F) న్యాయం

విభాగము – బి

II. (అ) **ఈ క్రింది పదములలో రెండింటిని విడదీసి సంధి పేరు సూత్రంను రాయండి.** **(2 × 2 = 4)**

17) ప్రియాలాపము

18) భావోత్పన్న

19) ఏకైక

20) అత్యధికము.

(ఆ) **ఈ క్రింది సామెతలలో రెండింటిని వివరించండి :** **(2 × 2 = 4)**

21) రాజుల సొమ్ము రాళ్ళపాలు

22) అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు

23) కోటి విద్యలు కూటి కొరకే

24) దూరపు కొండలు నునుపు.

విభాగము – సి

III. (అ) **ఈ క్రింది వానిలోని రెండింటికి సందర్భ సహిత వాఖ్యలు రాయండి.** **(2 × 3 = 6)**

25) నా శరీరం బాహారంబుగా నిచ్చెదఁగొనుము

26) వారి శాస్త్రాలు వారి కాలానికే చెల్లు

27) కృషితో నాస్తి దుర్భిక్షమ్

28) విజయం కరతలామలకం చేస్తుంది.

(ఆ) **ఈ క్రింది పద్యములలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించండి.** **(1 × 3 = 3)**

29) శరణము సొచ్చినం ---------- గొంకువోయెడున్

30) వనమున కేల వచ్చితివి ---------- లక్ష్మణా!

(ఇ) **ఈ క్రింది పద్యములలో ఒక దానికి భావమును రాయండి :** **(1 × 3 = 3)**

31) ఎంచ మునీంద్రులందు విజితేంద్రియుడైన తపస్వి కూర్మిగా
వించి శకుంతలంబెనిచి విస్మృతి నొందిన మోహపాశముల్
త్రెంచుకొనంగ లేక తియ తీపులఁజిత్తముఁగాసివెట్టి; శీ
లించిన నెవ్వడింక వదలింపగనోపెడు, మోహబంధముల్.

32) భావోత్పన్న సమానరూపులను నా బంగారపుం గొండలన్
హేవాకాబ్ధులఁ బొట్టఁ బెట్టికొని నన్నేడ్పించుచున్నావిటుల్
నీ వాల్లభ్యము భూ ప్రజాళికి సుఖానీకంబుఁ జేకూర్చునా!
జీవోపద్రవకారి సంగరములన్ సృష్టించి చంపింపనా?

విభాగము – డి

IV. **ఈ క్రింది పద్యపాదమును గణ విభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్యపాదమో రాయండి.** **(1 × 4 = 4)**

33) ఒరులు గారు నాకు నొరులకు నే నౌదు
నొంటి వాడ జుట్టు మొకడు లేడు.

V. **ఈ క్రింది వాక్యములోని అలంకారాన్ని వివరించండి :** **(1 × 4 = 4)**

34) ఓ రాజా! నీ కీర్తి హంసవలె ఆకాశ గంగలో ఓలలాడుతున్నది.

VI. **ఈ క్రింది ప్రశ్నలలోని మూడింటికి సమాధానములు రాయండి :** **(3 × 4 = 12)**

35) ప్రవరుని శీల మెట్టిది?

36) శకుంతల పితృ వియోగాకులతను వర్ణించండి.

37) పోతన పద్య మాధుర్యాన్ని గూర్చి వ్రాయండి.

38) పిల్లి నమ్మించి చేసిన మోసమును వివరించండి.

39) బెంగళూరులోని దర్శనీయ ప్రదేశములేవి?

40) చీమ తల్లి – సీతాకోక చిలుక మైత్రి ఎట్లా సాగింది?

విభాగము – ఇ

VII. **దీనిని సంక్షిప్తీకరించండి :** **(1 × 5 = 5)**

41) కళ తత్త్వశాస్త్రము కాదు. కళ చరిత్ర కాదు. కళ భౌతికశాస్త్రము కాదు. గాలిలో మేడలు కట్టుట కళ కాదు. భౌతికశాస్త్ర తత్త్వశాస్త్రముల వలె యుక్తివాదముపై ఆధారపడకున్నను, చరిత్ర వలె గత కాలమున జరిగిన సంగతులను గ్రహించునది. కాక పోయినను, కళ యందు కూడ ప్రత్యేకమగు క్రమము విలక్షణమగు సత్యము గోచరించుచుండును. అస్పష్టమైన క్రమబద్ధము కాక చెల్లాచెదరైయున్న మనోవికారములకు విశిష్టము క్రమలబ్ధమునగు స్వరూపము నొసంగుటయే కళ యొక్క ప్రత్యేకత. కళ ఆకాశహర్మ్యాలను నిర్మించునది గాక ప్రతి భావంతుమగు సృష్టిని గావించునది యని మనము గ్రహింపవలెను.

VIII. దీనిని తెలుగునకు అనువదించండి : **(1 × 5 = 5)**

42) Let us adopt simple living and high thinking. Let us not be extravagant. Let us avoid waste. Let us practice frugality. Let us share what we have with our less fortunate fellow citizens.

IX. ఈ క్రింది వానిలో ఒక దానికి సమాధానం రాయండి. **(1 × 5 = 5)**

43) 'ఎవరుదొంగ' నాటికలో చౌదరి పాత్ర గురించి రాయండి.

44) మునసబు చేసిన ఫిర్యాదులను గురించి రాయండి.

X. ఈ క్రింది వానిలో ఒక దానికి వ్యాసం రాయండి. **(1 × 5 = 5)**

45) విద్యార్థులు – సంఘసేవ (N.S.S.)

46) పౌరహక్కులు – బాధ్యతలు.